మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 78 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## నీట్ అవకతవకలపై మాట్లాడరేం..!

- ఒకే పరీక్షా కేంద్రంలో ఆరుగురు విద్యార్థులకు ప్రథమ స్థానామా..?
- ఈ అంశంపై పార్లమెంట్‌లో గళమెత్తుతాం
- విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- భవిష్యత్తులో విద్యార్థుల సమస్యలపై పోరాడుతుతా..
- రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):** వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్– యూజీ పరీక్ష– 2024లో

మిగతా 2లో..

# 72 మందితో క్యాబినెట్

- వరుసగా మూడోసారి ప్రధానిగా మోదీ ప్రమాణం
- నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు ఏర్పాటు చేసిన భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి
- 30 మంది క్యాబినెట్, ఐదుగురు స్వతంత్ర, 36 సహాయ మంత్రులు
- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- క్యాబినెట్‌లోకి ఏడుగురు మాజీ ముఖ్యమంత్రులు
- ఒక్క ముస్లిం కూడా లేని కేంద్ర మంత్రి వర్గం
- పదేండ్ల తర్వాత లోక్‌సభలో ప్రతిపక్ష నేత
- క్యాబినెట్‌లో తగ్గిన మహిళల ప్రాతినిధ్యం



**న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):** భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. 2014లో మోదీ తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 2019లోనూ విజయం సాధించి తిరుగులేని నేతగా ఎదిగారు. 2024 ఎన్నికల్లోనూ ఎన్డీయేకు 293 స్థానాలు దక్కడంతో మళ్లీ ప్రధానిగా పగ్గాలు చేపట్టే అవకాశం లభించింది. ఈసారి ఐదుగురు తెలుగు ఎంపీలకు కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి దాదాపు 8వేల మంది దేశ, విదేశీ ప్రముఖులతో పాటు సార్క్ సభ్య దేశాల నేతలు హాజరయ్యారు. సుప్రీంకోర్టు సీజే జస్టిస్ డీవై చంద్రచూడ్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెదేపా అధినేత చంద్రబాబు, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, సినీనటులు షారుక్ ఖాన్, రజనీకాంత్‌తో పాటు ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామి, పలు పీఠాలకు చెందిన అధిపతులు తరలివచ్చారు.మూడోసారి ప్రమాణం.. వాజ్‌పేయీ సరసన మోదీ..వరుసగా మూడో సార్వత్రిక ఎన్నికల్లోనూ భాజపాను విజయపథంలో నడిపించిన నరేంద్ర మోదీ.. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత అంతటి ఘనత సాధించిన నేతగా చరిత్ర సృష్టించారు. నెహ్రూ తర్వాత ఏ ప్రధానీ వరుసగా మూడుసార్లు తమ సారథ్యంలోని పార్టీలను ఈ స్థాయిలో గెలిపించిన దాఖలాల్లేవు. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని పేద కుటుంబంలో జన్మించిన మోదీ.. రాజకీయాల్లో ఒక్కో మెట్టు ఎక్కుతూ 2001లో తొలిసారి గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు.ముచ్చటగా మూడోసారి.. నరేంద్రమోదీ అనే నేనుతనదైన నాయకత్వ పటిమతో వరుసగా 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో జాతీయ స్థాయిలో కమలం పార్టీకి సంపూర్ణ మెజార్టీ సాధించిపెట్టారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో 'మోదీ గ్యారంటీ' పేరుతో గెలుపు బాధ్యతలను తన భుజస్కంధాల మీద వేసుకుని.. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని విజయతీరాలకు చేర్చారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ అనంతరం మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన రెండో కాంగ్రెసేతర నేత మోదీనే. అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన మొదటి కాంగ్రెసేతర నాయకుడిగానూ రికార్డు సృష్టించారు.



**ప్రధానిగా 'మోదీ' మూడోసారి..**

సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా 72 మందితో కొత్త మంత్రివర్గం ఏర్పాటైంది. వీరిలో 30 మంది క్యాబినెట్, ఐదుగురు స్వతంత్ర, 36 సహాయ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వీరితో ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి భవన్

మిగతా 2లో..

## 6 నెలల్లో చేసి అర్హులందరికీ ఇళ్లు అందజేస్తాం

- ప్రస్తుతం అభివృద్ధి చేసిన పనులు కాంగ్రెస్ హయాంలోనే మొదలయ్యాయి
- అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్ ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాం : మంత్రి ఉత్తమ్



**సూర్యాపేట(జనంసాక్షి):** తెలంగాణ ఎన్నికల కోడ్ ముగియడంతో అభివృద్ధి పనులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టి సారించారు. సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్‌లోని రామ స్వామి గట్టు సమీపంలోని ఇళ్లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2160 ఇళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. దురదృష్టవ శాత్తు పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు.

మిగతా 2లో..

## ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణమే బాధ్యతలపై దృష్టి సారించాలి

- దేశ అభివృద్ధి కోసం చేపట్టిన ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేలా పనిచేయాలి
- తేనీటి విందులో మంత్రులకు మోదీ దిశానిర్దేశం

**న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):** ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారానికి అంతా సిద్ధమైంది. ఈ నేపథ్యంలో భాజపా నుంచి కాబోయే మంత్రులకు తేనేటి విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మిగతా 2లో..



## జమ్మూకాశ్మీర్‌లో ఘోరం

- ఉగ్రదాడిలో 9 మంది యాత్రికుల మృతి
- మొదట బస్సుపై కాల్పులు జరిపిన మిలిటెంట్లు
- ఆ వెంటనే లోయలో పడటంతో ఘోర విషాదం
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం



**శ్రీనగర్ (ప్రజా మంటలు):** ఉగ్రవాదుల దుశ్చర్య కారణంగా 10 మంది యాత్రికులు మరణించారు. రియాసీ జిల్లాలో యాత్రికులతో ప్రయాణిస్తున్న

మిగతా 2లో..

## రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేసిన కిషన్‌రెడ్డి,బండి సంజయ్



**న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):** రాష్ట్రం నుంచి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు కేంద్రమంత్రి పదవులు దక్కాయి. మొదట బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీలో నిర్వహించిన బీజేపీ ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవంలో, రెండోసారి కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు మోదీ మంత్రివర్గంలో కేంద్ర పర్యాటక శాఖమంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే.1960లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపూర్‌లో రైతు కుటుంబంలో జన్మించిన కిషన్‌రెడ్డి, జయప్రకాశ్ నారాయణ స్ఫూర్తితో జనతా పార్టీ యువ కార్యకర్తగా రాజకీయా ల్లోకి వచ్చారు. బీజేవై ఎమ్? లో అఖిల భారత కార్యదర్శిగా, జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు. 2004లో హిమాయత్‌నగర్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తర్వాత అంబర్‌పేట నుంచి పోటీ చేసి, హ్యాట్రిక్ విజయాలు సొంతం చేసుకున్నారు. బీజేపీ శాసనసభాపక్షనేతగాను పనిచేశారు. 2010 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా అవకాశం దక్కించుకున్నారు. రాష్ట్ర విభజన అనంతరం

మిగతా 2లో..

## గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతం



2లో

## ప్రజా నాడి




## భారీ నిరసనలతో దద్దరిల్లిన శ్వేత సౌధం

- భవనాన్ని చుట్టుముట్టిన పాలస్తీనా మద్దతుదార్లు
- ఆపరేషన్ రఫాలో ఇజ్రాయెల్ రెడ్‌లైన్ దాటడంపై ఆందోళనలు



**న్యూయార్క్ (ప్రజా మంటలు):** అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం పరిసరాలు నిరసనలతో దద్దరిల్లాయి. గాజా–ఇజ్రాయెల్ యుద్ధం ముగించాలని, టెల్‌అవీవ్‌కు అగ్రరాజ్యం మద్దతు ఆపేయాలని ఈ ఆందోళన జరిగింది.దాదాపు 35,000 మంది నిరసనకారులు దీనిలో పాల్గొన్నారు. వీటిని ముందే ఊహించిన అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. నిరసనలకు సంబంధించిన వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఈ ఆందోళనల్లో పాల్గొన్న వారు చాలా మంది ఎర్రని వస్త్రాలు ధరించి.. ఫ్రీ పాలస్తీనా, ఇజ్రాయెల్‌కు అమెరికా సైనిక సాయం ఆపేయాలని నినాదాలు చేశారు.కొందరు ఆందోళనకారులు దాదాపు 2 మైళ్ల పొడవైన బ్యానర్‌ను శ్వేత సౌధం వద్ద ప్రదర్శించారు. ఆపరేషన్ రఫాలో ఇజ్రాయెల్ రెడ్‌లైన్ దాటడంపై నిరసనగా దీనిని ప్రదర్శించారు. యుద్ధం మొదలైన నాటి నుంచి రఫాలోనే పాలస్తీనా వాసులు తలదాచుకుంటున్న విషయం తెలిసిందే. పొగ వెదజల్లే వస్తువులను శ్వేత సౌధ ప్రాంగణంలోకి

మిగతా 2లో..

## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

- వేద్ లహోటీకి టాప్ ర్యాంక్

**న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):** ఐఐటీలు సహా ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను (ఏఇఇ ంటలజీనిఇవట ఖీవబబీశ్రీబి) ఐఐటీ మద్రాస్ విడుదల చేసింది. ఫైనల్ కీతోపాటు కేటగిరీల వారీగా కటాఫ్ మార్కులను ఏవవజీటల.జీఇ.తిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఐఐటీ ఢిల్లీ జోన్‌కు చెందిన వేద్ లహోటి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతడు 360 మార్కులకు గాను 355 మార్కులు స్కోర్ చేశాడు. ఆదిత్య (346),







మొదటి పేజీ తరువాయి

# 72 మందితో క్యాబినెట్

ప్రాంగణంలో అట్టహాసంగా కొనసాగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం.. 8వేల అతిథులతో కిక్కిరిసిపోయింది. 30 మంది కేబినెట్ మంత్రులు.. మొత్తం 72 మందితో కేంద్ర మంత్రివర్గం కొలువుదీరగా.. వీరిలో 30 మంది కేబినెట్ మంత్రులు కాగా, మిగతావారు స్వతంత్ర, సహాయ మంత్రులుగా ప్రమాణం చేశారు. మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, ఎస్ జైశంకర్‌లు కూడా క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా ఐదేళ్ల తర్వాత తిరిగి మంత్రివర్గంలోకి వచ్చారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్‌లు మోదీ కేబినెట్‌లోకి తొలిసారి అడుగుపెట్టారు. భాజపా సీనియర్ నేతలు పీయూష్ గోయల్, జ్యోతిరాదిత్య సింధియా, ధర్మేంద్ర ప్రధాన్, భూపేంద్ర యాదవ్ వంటి నేతలు మంత్రివర్గంలో తిరిగి చోటు దక్కించుకున్నారు. మొన్నటివరకు రాజ్యసభ సభ్యులుగా ఉన్న వీరు.. తాజా లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందారు. అస్సాం మాజీ సీఎం సర్బానంద సోనోవాల్, అశ్వినీ వైష్ణవ్, వీరేంద్ర కుమార్, ప్రహ్లాద్ జోషి, గిరిరాజ్ సింగ్, జుయల్ ఓరం వంటి భాజపా నేతలకు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.మిత్రపక్షాలకు ఐదు..భాజపా మిత్ర పక్షానికి క్యాబినెట్‌లో చోటు లభించింది. జేడీఎస్ నేత హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్) అధినేత జితిన్ రాం మాంఝీ, జేడీయూ నేత లలన్ సింగ్, తెదేపా నుంచి కె.రామ్మోహన్ నాయుడు, ఎల్‌జేపీ–ఆర్‌వీ నేత చిరాగ్ పాసవన్‌లు మంత్రులుగా ప్రమాణం చేసిన వారిలో ఉన్నారు. ఐదు మిత్రపక్షాలకు ఒక్కో కేబినెట్ మంత్రి చొప్పున ప్రాధాన్యం ఇచ్చినట్లయ్యింది. వీరిలో కుమారస్వామి, మాంఝీలు మాజీ ముఖ్యమంత్రులు.
మోదీ పూర్తి జట్టు ఇదేక్యాబినెట్:
నరేంద్రమోదీ, రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, ఎస్. జై శంకర్, మనోహర్ లాల్ ఖట్టర్, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, సర్బానంద సోనోవాల్, వీరేంద్ర కుమార్, ప్రహ్లాద్ జోషి, జుయల్ ఓరం, గిరిరాజ్ సింగ్, అశ్వనీ వైష్ణవ్, జ్యోతిరాదిత్య సింధియా, భూపేంద్ర యాదవ్, గజేంద్రసింగ్ షెకావత్, అన్నపూర్ణాదేవి, కిరణ్ రిజిజు, హర్దీప్ సింగ్, మన్‌సుఖ్ మాండవీయ, కిషన్ రెడ్డి, ఇంద్రజీత్ సింగ్, జితేంద్ర సింగ్, అర్జున్ రామ్ మేఘవాల్, ప్రతాప్ రావ్ గణపత్ రావు జాదవ్, రామ్మోహన్ నాయుడు, జేడీఎస్ నేత కుమారస్వామి, జితన్ రాం మాంఝీ, జేడీయూ నేత లలన్ సింగ్, ఎల్జేపీ నేత చిరాగ్ పాసవాన్‌సహాయ మంత్రులు: జయంత్ చౌదరి, జితిన్ ప్రసాద్, శ్రీపాద్ యశో నాయక్, పంకజ్ చౌదరి, క్రిషన్ పాల్, రాందాస్ అఠవలే, రామ్‌నాథ్ ఠాకూర్, నిత్యానంద్ రాయ్, అప్నాదళ్ అధ్యక్షురాలు అనుప్రియా పటేల్, సోమన్న, పెమ్మసాని చంద్రశేఖర్, ఎస్పీ సింగ్ బఘేల్, శోభా కరంద్లాజే, కీర్తి వర్ధన్ సింగ్, బీఎల్ వర్మ, శాంతను ఠాకూర్, సురేశ్ గోపి, ఎల్ మురుగన్, అజయ్ తంప్టా, బండి సంజయ్, కమలేశ్ పాసవాన్, భగీరథ్ చౌదరి, సతీశ్ చంద్ర దూబె, సంజయ్ సేథ్, రవ్‌నీత్ సింగ్, దుర్గాదాస్ ఉయికె, రక్షా నిఖిల్ ఖడ్సే, సుఖాంత్ మజుందార్, సావిత్రి ఠాకూర్, తోకన్ సాహు,రాజ్ భూషణ్ చౌధరి, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, హర్ష మల్హోత్రా, నిముబెన్ బంభానియా, మురళీధర్ మొహోల్, జార్జ్ కురియన్, పబిత్ర మార్గెరెటాఖర్గే మినహా విపక్ష నేతలు దూరం..మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విపక్ష నేత మల్లికార్జున ఖర్గే హాజరుకాగా.. పలు విపక్ష పార్టీలు ఇందుకు హాజరుకాలేదు. రాజకీయ, వ్యాపార, సినీ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు, జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వంటి ప్రముఖులు హాజరయ్యారు.ప్రముఖుల సందడి..మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వ్యాపార, సినీ ప్రముఖులు హాజరయ్యారు. ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, షారుక్ ఖాన్, రజనీకాంత్, అక్షయ్ కుమార్, రవీనా టండన్, అనుపమ్ ఖేర్, విక్రాంత్ మస్సే వంటి ప్రముఖులు విచ్చేశారు. వీరితోపాటు అంబానీ కుమారులు అనంత్, ఆకాశ్, అల్లుడు ఆనంద్ పిరమల్ రాగా.. గౌతమ్ అదానీ సతీమణి ప్రీతి, సోదరుడు రాజేశ్ అదానీలు హాజరయ్యారు.విదేశీ అతిథులు..భారత ప్రధానిగా వరుసగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారోత్సవానికి పొరుగు దేశాధినేతలు తరలివచ్చారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, మాల్దీవుల అధ్యక్షుడు మొహ్మద్ ముయిజ్జు, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, నేపాల్ ప్రధాని ప్రచండ, మారిషస్ ప్రధానమంత్రి ప్రవింద్ కుమార్ జుగ్‌నౌద్, భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే, సీషెల్స్ ఉపాధ్యక్షుడు అహ్మద్ ఆఫిఫ్‌లు ప్రత్యేక ఆహ్వానితులగా హాజరయ్యారు. మొత్తంగా దాదాపు 8వేల మందికి పైగా అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షప్రశాంతం

హైదరాబాద్(జనంసాక్షి):
రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ –1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షకు 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 31 జిల్లాల్లో 897 పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రశాంతంగా సాగింది.వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 563 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన గ్రూప్ –1 ప్రశాంతంగా సాగింది. ఉదయం 10 గంటల వరకే అనుమతిస్తామని టీజీపీఎస్సీ ప్రకటించటంతో అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. ఐతే కొన్ని పరీక్షా కేంద్రాల వద్ద కొందరు అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో నిరాశతో వెనుదిరిగారు. ప్రతి కేంద్రానికి ఒక సిట్టింగ్ స్క్వాడ్ బృందంతో పాటు 3 నుంచి 5 కేంద్రాలకు ఓ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్ సహా వివిధ కేంద్రాల్లో గ్రూప్ –1 ప్రిలిమినరీ ఎగ్జామ్ ప్రశాంతంగా ముగిసింది. అబిడ్స్ స్టాన్లీ కాలేజ్ పరీక్ష కేంద్రానికి అభ్యర్థులు గంట ముందే తరలివచ్చారు. అధికారులు విధించిన నిబంధనలు పాటించాలని పరీక్షా కేంద్రాల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఏర్పాటు చేసిన కేంద్రానికి పలువురు అభ్యర్థులు ఆలస్యంగా కేంద్రానికి రాగా అనుమతించ లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆలస్యంగా వచ్చివారికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటకి పంపంచారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రశాంతంగా సాగింది. ”ఇప్పటికే నేను మూడుసార్లు గ్రూప్స్ పరీక్షలకు అటెండ్ అయ్యాను. కానీ ఎగ్జామ్ క్రాక్ చేయలేకపోయా, అయినప్పటికీ నాల్గోసారి ప్రయత్నం చేశాను. ఇప్పుడేమో డిపోజిట్? దగ్గర ఆలస్యమైనాసరే, మాదే తప్పు అన్నట్లు మమ్మల్ని అనుమతించటంలేదు.” పరీక్షను నిఘానేత్రాల పర్యవేక్షణలో నిర్వహించారు. ఇందుకోసం అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు అమర్చారు. పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేశారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు కూడా మూసివేశారు. ప్రతి కేంద్రం వద్ద భారీ బందోబస్తును అధికారులు ఏర్పాటు చేశారు.

# భారీ నిరసనలతో దద్దరిల్లిన శ్వేత సౌధం

నిరసనకారులు విసిరేశారు. ఈ సమయంలో అధ్యక్షుడు జోబైడెన్, ఆయన సతీమణి జిల్ ఇంట్లో లేరు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న డీడే స్మారక కార్యక్రమల్లో పాల్గొననున్నారు.మరోవైపు వాషింగ్టన్ డీసీ మెట్రో పోలీసులు, సీక్రెట్ సర్వీస్ విభాగం దీనిపై స్పందిస్తూ.. తాము ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదని వెల్లడించారు. నేరుగా శ్వేత సౌధానికి వెళ్లే రహదారి సహా పలు మార్గాలను మూసివేశారు. అమెరికాలో గత నెలలో పాలస్తీనా అనుకూల ఆందోళనలు మొదలయ్యాయి. విద్యాసంస్థల్లో తీవ్ర స్థాయిలో ఇవి జరుగుతున్నాయి. ఈ ఆందోళనల దెబ్బకు వంతెనలు, వైట్‌హౌస్‌కు దారి తీసే రోడ్లను మూసేసి పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

## - వేద్ లహోటీకి టాప్ ర్యాంక్

భోగల్‌పల్లి సందేశ్ (338), రిథమ్ కేడియా (337), పుట్టి కుషాల్ కుమార్ (334) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక అమ్మాయిల్లో ఐఐటీ బాంబే జోన్‌కు చెందిన ద్విజా ధర్మేశ్‌కుమార్ 355 మార్కులతో టాప్ ర్యాంక్ సొంతం చేసుకున్నది.మే 26న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను జాతీయంగా నిర్వహించగా తెలంగాణ నుంచి 24వేలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. 2.5 లక్షల మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారు. జోసా కౌన్సెలింగ్ సోమవారం నుంచి ప్రారంభంకానుంది. ఈ నెల 15న మాక్ సీట్ల కేటాయింపు –1, 17న మాక్ సీట్ల కేటాయింపు –2 ఉంటుంది. 18వ తేదీతో రిజిస్ట్రేషన్ ముగుస్తుంది. 19న వెరిఫికేషన్‌ను చేపడతారు.

## ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణమే బాధ్యతలపై దృష్టి సారించాలి

దేశ అభివృద్ధి కోసం ఈ భేటీలో నేతలకు మోదీ కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది.కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణమే బాధ్యతలపై దృష్టి సారించాలని.. దేశ అభివృద్ధి కోసం చేపట్టిన ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేలా పనిచేయాలని మోదీ దిశానిర్దేశం చేశారు.

# రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేసిన కిషన్‌రెడ్డి,బండి సంజయ్

కాషాయా పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా కొనసాగారు. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయిన కిషన్‌రెడ్డి, అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి ఎంపీగా విజయం సాధించారు. తర్వాత అనూహ్యంగా మోదీ మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు.2019 మే నుంచి 2021 జూలై వరకు కేంద్రహోంశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2021 జూలై నుంచి కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2023జూలై నుంచి నాలుగోసారి భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్?పై గెలుపొంది, కేబినేట్?లో రెండోసారి కేంద్రమంత్రిగా స్థానం సంపాదించుకున్నారు. ప్రమాణస్వీకారానికి ముందు దిల్లీలో మాట్లాడిన కిషన్?రెడ్డి, సంకల్పపత్రం పేరుతో సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి వచ్చే అయిదేళ్లు అంకితభావంతో పని చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా గత పదేళ్లలో దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించామని, రాబోయే రోజుల్లో పేదలకు మరో 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తామని వివరించారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం పనిచేస్తామని కిషన్‌రెడ్డి తెలిపారు.

**కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్**

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. దిల్లీ రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవంలో కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. అంతకు ముందు మాట్లాడిన బండి సంజయ్, తనకు కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికలయ్యాక అభివృద్ధే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ సూచనలకు అనుగుణంగా పనిచేయనున్నట్లు తెలిపారు. విమర్శలకు ప్రతివిమర్శలకు తావు లేకుండా అన్ని పార్టీల నేతలు కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. తనను ఎంపీగా గెలిపించిన కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ ప్రజలకు బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గానికి మునుపటికంటే అధికంగా నిధులు తెస్తానన్న ఆయన, రాష్ట్రాభివృద్ధి కోసం కూడా తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# 6 నెలల్లో చేసి అర్హులందరికీ ఇళ్లు అందజేస్తాం

**- ప్రస్తుతం అభివృద్ధి చేసిన పనులు కాంగ్రెస్ హయాంలోనే మొదలయ్యాయి**

**- అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్ ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాం : మంత్రి ఉత్తమ్**

కేసీఆర్ ఇళ్లకు నిధులు మంజూరు చేశానని ప్రజలను మోసం చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయక మాటలతో కాలయాపన చేసిందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత రూ.74 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 6 నెలల్లో ఇళ్లు మంజూరు చేసి లబ్ది దారులకు అందచేస్తామని అన్నారు. ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. మొదటి దఫాలో హుజుర్?నగర్ పట్టణ నిరుపేదలకు ఇస్తామని తెలిపారు.సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్, ఎలక్ట్రిసిటీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉత్తమ్ అభివృద్ధి పనులు పూర్తి నాణ్యతతో పూర్తిచేయాలని అధికారులని ఆదేశించారు. కోదాడ హుజూర్‌నగర్‌లలో చాలా వరకు లిఫ్టులు గతంలో తనే మంజూరు చేశానని తెలిపారు. పూర్తి సామర్థ్యంతో లిఫ్టులు నడిచే విధంగా మరమ్మత్తులు చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో కొత్త లిఫ్టులు మంజూరయ్యి పనులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన లిఫ్టులు పనిచేసే విధంగా ప్రణాలికలు రూపొందిస్తున్నామని సూచించారు. ప్రతి మూడు నాలుగు లిఫ్టులకు కలిపి ఫిట్టర్ ఆపొరేటర్‌తో పాటు ఎలక్ట్రీషియన్ కూడా ఏర్పాటు చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. మన రాష్ట్రంలో పూర్తి స్థాయిలో నూతన ఆయకట్టు సామర్థ్యాన్ని పెంచే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. రైతుల నుంచి సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తామని పేర్కొన్నారు. రేషన్ బియ్యం పూర్తి స్థాయిలో సన్న బియ్యం ఇచ్చేలా ప్రణాలికలు రూపొందిస్తున్నామని చెప్పారు. భారత దేశంలోనే కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎలక్షన్?లో మన ప్రాంతం నుంచి మెజారిటీ సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోదాడ, హుజూర్?నగర్ ఓటర్లకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజహితం కోసం ప్రజల కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తామని సూచించారు. పేద ప్రజల కోసం నిరంతరం మేలు జరిగేలా ప్రభుత్వం తోర్పడుతుందన్నారు. అధికారులకు ఏ ఇబ్బంది ఉన్నా తమకు తెలియజేయాలని చెప్పారు.

# నీట్ అవకతవకలపై మాట్లాడరేం..!

**- ఒకే పరీక్షా కేంద్రంలో ఆరుగురు విద్యార్థులకు ప్రథమ స్థానామా..?**

**- ఈ అంశంపై పార్లమెంట్‌లో గళమెత్తుతాం**

**- విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

**- భవిష్యత్తులో విద్యార్థుల సమస్యలపై పోరాడుతుతా..**

**- రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు**

అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. విద్యార్థుల తరుపున ఇదే అంశంపై పార్లమెంట్‌లో గళమెత్తుతామని స్పష్టం చేశారు. నీట్ పరీక్షల్లో లోపాల కారణంగా సుమారు 67మంది ప్రథమ ర్యాంక్ రావడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయకముందే నీట్ పరీక్షల కారణంగా 24 లక్షమంది విద్యార్థులు, వారి కుటుంబాలను నాశనం చేసింది. ఒకే పరీక్షా కేంద్రంలోని 6 మంది విద్యార్థులు గరిష్ట మార్కులతో పరీక్షలో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. చాలా మంది విద్యార్థులకు టెక్నికల్‌గా సాధ్యం కాని విధంగా మార్కులు వచ్చాయి. అదెలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. అయినప్పటికీ నీట్ పేపర్ లీక్ అయ్యిందని కేంద్రం ఒప్పుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీని ఎదుర్కోవడానికి కాంగ్రెస్ బలమైన ప్రణాళికను రూపొందించింది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా పేపర్ లీకేజీలు కాకుండా ఉండేలా చట్టం చేస్తే.. పేపర్ లీకేజీల నుంచి విద్యార్థులను పేపర్ లీక్ నుండి విముక్తి చేస్తామని హామీ ఇచ్చాము అని ఆయన అన్నారు.లోక్‌సభలో ఈ అంశాన్ని లేవనెత్తుతానని రాహుల్ గాంధీ అన్నారు. ఈ రోజు నేను దేశంలోని విద్యార్థులందరికీ పార్లమెంటులో మీ వాయిస్‌గా మారుతా. మీ భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను గట్టిగా లేవనెత్తుతానని హామీ ఇస్తున్నాను అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

# ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి..

**- రైతులను మోసం చేయడం మంచిది కాదు..**

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి హరీశ్‌రావు హితవు**

సిద్ధిపేట (ప్రజా మంటలు):
వానాకాలం వచ్చినా రైతుల పంట పెట్టుబడి సాయంపై ప్రభుత్వం నోరు మెదపడం లేదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. పంట సాగు కంటే ముందే ఎకరాకు ఇస్తామన్న రూ.7500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లాలో ఆయిల్‌పామ్ ఆయిల్‌పామ్ తొలి పంటను ఆదివారం నాడు రైతులు తీశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలోరైతు నాగేందర్ కోరిక మేరకు మొదటి పంటను మాజీ మంత్రి హరీశ్‌రావు కోశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. క్రాప్ మెయింటెనెన్స్ కింద ప్రభుత్వం రైతుకు ఏడాదికి రూ.4200 ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సహకారం లేకపోవడంతో పామాయిల్ పంటపై రైతులు ఆసక్తి చూపించడం లేదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇస్తామన్న రైతు భరోసా నిధులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పచ్చిరొట్ట, జిలుగ, జనుము విత్తనాల సరఫరా చేయని దుస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వానిది అని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వాల్సిన నిదులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని.. దగా చేయడం మంచిది కాదని హితవు పలికారు.

## నలుగురిని కోసం 274 మందిని బలిగొన్నారు

గాజా స్ట్రిప (ప్రజా మంటలు):



గాజాలో ఉద్ధృత పోరు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే సెంట్రల్ గాజాలోని రెండు వేర్వేరు ప్రదేశాల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి.. నలుగురు బందీలను కాపాడినట్లు ఇజ్రాయెల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రయత్నంలో టెల్‌అవీవ్ దళాలు జరిపిన దాడుల్లో స్థానికంగా భారీ ప్రాణనష్టం జరిగినట్లు తెలుస్తోంది. దాదాపు 274 మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. మరో 700 మంది గాయపడ్డారని పేర్కొంది. బాధితుల హాహాకారాలతో అల్–అఖ్సా ఆసుపత్రి నిండిపోయినట్లు ఓ స్వచ్ఛంద సంస్థ తెలిపింది.బందీలను రక్షించే సమయంలో బలగాలపై భారీఎత్తున దాడులు జరిగాయని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి డేనియల్ హగారీ తెలిపారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో ఓ అధికారి మృతి చెందినట్లు చెప్పారు. “నుసిరత్‌లోని రెండు వేర్వేరు అపార్ట్‌మెంట్‌లలో బందీలను ఉంచారు. వాటి మధ్య దాదాపు 200 మీటర్ల దూరం ఉంది. రెండు భవంతుల్లోకి మా బలగాలు ఒకే సమయంలో ప్రవేశించాయి. అయితే.. వారిపై పెద్దఎత్తున దాడులు జరిగాయి. పరిసరాల నుంచి రాకెట్ గ్రనేడ్‌లు ప్రయోగించారు. దీంతో బలగాలను, బందీలను రక్షించేందుకు ప్రతిచర్యలు తీసుకున్నాం” అని వివరించారు.గత ఏడాది అక్టోబరులో హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేశారు. ఈక్రమంలోనే దాదాపు 250 మందిని కిడ్నాప్ చేసి గాజాకు తరలించారు. నవంబరులో ఇరుపక్షాల నడుమ కాల్పుల విరమణ సమయంలో కొంతమందిని విడిచిపెట్టారు. ఇంకా 120 మంది హమాస్ చెరలో ఉన్నారని ఇజ్రాయెల్ చెబుతోంది. వారిని గాజాలోని జనసమ్మర్థ ప్రదేశాలు, సొరంగాల్లో ఉంచినట్లు సమాచారం. దీంతో.. వారిని కాపాడటం టెల్‌అవీవ్‌కు సవాల్‌గా మారుతోంది. ఫిబ్రవరిలోనూ ఇదే తరహా ఓ ఆపరేషన్ నిర్వహించి, ఇద్దరు బందీలను కాపాడగా.. ఈ క్రమంలో 74 మంది పాలస్తీనీయన్లు మృతి చెందారు.

# జమ్మూకాశ్మీర్‌లో ఘోరం



బస్సుపై ముష్కరులు కాల్పులు జరపడం వల్ల బస్సు లోతైన లోయలో పడినట్లు అధికారులు తెలిపారు. పలువురు తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. శివఖోరీ ఆలయానికి వెళ్తున్న క్రమంలో బస్సుపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడినట్లు పేర్కొన్నారు. ఘటనాస్థలంలో పారామిలటరీ, సైన్యం సహాయక చర్యల్లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



జమ్మికుంట జూన్ 09 (ప్రజామంటలు): హుజురాబాద్లో నిన్న బూడిద లారీలు పరిశీలిస్తూ హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆ బూడిద లారీల ద్వారా వందలాది కోట్లు కుంభకోణం జరుగుతుందని ఆ బూడిద లారీలు రవాణాలో కుంభకోణంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి సంబంధం ఉందని అనుచిత వాక్యాలు మాట్లాడిన పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తాలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ%%. కౌశిక్ రెడ్డి ఎన్నికలలో తప్పులు మాటలు చెప్పి కుటుంబ సభ్యులు చచ్చిపోతామని చెప్పి ఓట్లు వేపించుకొని ఒక శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత కూడా ఒక శాసనసభ్యులు చేయవలసిన కర్తవ్యాన్ని మర్చిపోయి ఒక వీధి నాయకుల్లాగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు సంబంధం లేని విషయం పైన అనుచిత వాక్యాలు మాట్లాడినందుకు అట్టి మాటలు ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిచో హుజురాబాద్ నియోజకవర్గం లో పాడి కౌశిక్ రెడ్డి నీ తిరగనియ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జు ,మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాచపల్లి రమేష్, 11వ వార్డు కౌన్సిలర్ బిట్ల మోహన్, తోట స్వప్న, పొన్నగంటి రవి, బుర్ర కుమార్ గౌడ్, దొగ్గల భాస్కర్, మేక మల్ల అశోక్, కోడిగుడి మొగులయ్య, దేవేంద్ర చారి, ఏ బూసి ఓదెలు, చాంద్ పాషా, రాజ కొమురయ్య, పొన్నగంటి కుమార్, పొన్నగంటి విష్ణువర్ధన్, సతీష్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రామోజీ రావు కు ఘననివాళి



జమ్మికుంట జూన్ 09 (ప్రజామంటలు): ప్రముఖ వ్యాపార దిగ్గజం, ఎలక్ట్రానిక్ & ప్రింట్ మీడియా, ప్రపంచ పేరుగాంచిన రామోజీ ఫిల్మ్ సిటీ వ్యవస్థాపకులు ఎందరికో వృత్తిని కల్పించి సినీ కలను ప్రోత్సహించిన, మార్గదర్శి చిట్ ఫండ్స్ వ్యవస్థాపకులు, ఈ - టీవీ చానల్స్, ఎందరికో రైతన్నలకు ఉపయోగపడే విధంగా అన్నదాత లాంటి కార్యక్రమాల సృష్టికర్త, పచ్చళ్ళ వ్యాపారంతో మొదలుపెట్టి ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఎదిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సుపరిచితులుగా, ఎందరికో ఉపాధిని కలిపించిన ప్రముఖ మేధావి, గౌరవనీయులు స్వర్గీయ రామోజీ రావుగారు మనకు లేరని చింతిస్తూ ఈ రోజు జమ్మికుంట పట్టణంలో హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జద్ మొహమ్మద్ నేతృత్వంలో గాంధీ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ, మౌనం పాటించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మొలుగురి సదానందం, దొడ్డే నవీన్, రంజాన్, పింగిలి రమేష్, బుర్ బుర్ర కుమార్ గౌడ్, కల్లపల్లి వినోద్, రాజేశ్వరరావు, శ్రీకాంత్, మహమ్మద్ జావిద్, శివ, సంజయ్ సాహూ, శ్రీధర్, పర్వేజ్, జియా అలీ ఇతర సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## లాయోల స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జమ్మికుంట జూన్ 09 (ప్రజామంటలు): జమ్మికుంట పట్టణంలోని లయోలా పబ్లిక్ స్కూల్ 2004 05 సంవత్సరం లో పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున లయోలా పబ్లిక్ స్కూల్ ఆవరణంలో 19 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రు లందరూ ఆటపాటలతో నృత్యాలు చేస్తూ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపక కరస్పాండెంట్ అనుమాస రేణుక రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా నాటి ఉపాధ్యాయులు చంద్రమౌళి శ్రీధర్ రెడ్డి శ్యామ్ రావు రమేష్ మూర్తి రత్నాకర్ శేషాచార్యులు, షకీల్ తిరుపతి, నాగేష్, ఉపేందర్ లతో పాటు 50 మంది పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పటిష్ట భద్రత

### పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్



జగిత్యాల జూన్ 09 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతగా ఎలాంటి సంఘటనలు జరగకుండ భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమినరీ వ్రాత పరీక్షకు 7692 మంది అభ్యర్థులు 22 పరీక్ష కేంద్రాల్లో పరీక్షకు హాజరు కావడం జరుగుతుందిని సుదూర ప్రాంతాల నుండి పరీక్ష వ్రాసేందుకు వచ్చిన అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సరయిన సమయంలో చేరుకోనేందుకుగాను జిల్లా పోలీసుల అధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరీక్షను ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ వినోద్ కుమార్, డిఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ ఉన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ లో 3112 కేసుల పరిష్కారం

### లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారంలో కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్



జగిత్యాల జూన్ 09 (ప్రజామంటలు): రాజీ పడదగిన కేసుల్లో ఉన్నవారు రాజీమార్గం ద్వారానే పరిష్కరించుకోవడమే మంచిదని దీని ద్వారా సమయం వృధా కాదని కక్షలు, కారుణ్యాలు తగ్గుతాయని తద్వారా స్నేహభావం పెంపొందుతుందని జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ అన్నారు. కోర్టులో కేసులు వేసి ఇబ్బందులకు గురయ్యే వారికి సత్వర న్యాయం అందించేందుకు లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి శనివారం రోజున కోర్టులో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో ఉన్న రాజీ పడదగిన కేసుల పరిష్కారానికి డీఎస్పీలు, సి.ఐలు ఎస్.ఐలు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో 3112 కేసులు పరిష్కరించడం జరిగిందని అన్నారు. ఇందులో డ్రంక్ అండ్ డ్రైవ్ కి సంబంధించి 1894 కేసులో ఉన్నవారికి కోర్టు వారు మొదటి తప్పుగా బావించి జరిమానాలు విదించడం జరిగిందని మద్యం సేవించి వాహనం నడిపి మరోసారి పట్టుబడినట్లైతే వారికి జైలు శిక్ష విధించడం జరుగుతుంది. 538 ఈ- పెట్టి కేసులు, 680 ఐపిసి కేసులు జిల్లా వ్యాప్తంగా వివిధ సెక్షన్ల కింద నమోదు అయిన మొత్తం కేసులు 3112 కేసులు పరిష్కరించడం జరిగిందని అన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల జూన్ 09 (ప్రజామంటలు): జిల్లా లోని ధరూర్ లో మౌంటెన్ కార్మల్ స్కూల్ మరియు మానస, నలంద డిగ్రీ అండ్ పీజీ ఎంఎస్సీ జూనియర్ కాలేజ్, ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజ్, ఎస్ కె ఎన్ ఆర్ బాయ్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలోనే గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ ఆర్డిఓ పి. మధుసూదన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి

కొండగట్టు జూన్ 09 (ప్రజామంటలు): కొండగట్టు ఆంజనేయస్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, కొండగట్టు ఆంజనేయస్వామి వారి దేవాలయన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని, మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే సత్యం, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ల ఆధ్వర్యంలో దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్



జగిత్యాల జూన్ 09 (ప్రజామంటలు): తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో జిల్లాల అసోసియేషన్ ప్రతినిధులు పెన్షనర్ల వివిధ సమస్యలను పరిష్కరించాలని శనివారం హైదరాబాద్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.ఎస్.శాంతి కుమారి , సి.ఎం.ఓ.కార్యదర్శి శేషాద్రి,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ల దృష్టికి తెచ్చినట్లు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఉద్యోగులకు, పెన్షనర్లకు నాలుగు డీఏలు పెండింగ్లో ఉన్నాయి. జూలై తర్వాత మరో డీఏ కూడా కలిస్తే ఐదవుతాయని, ఆర్థిక పరమైన అంశాలు, ఆర్థికేతర అంశాలను పరిశీలించి.. ఆర్థికేతర అంశాలను వెంటనే పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఆర్థిక పరమైన అంశాల్లో పెండింగ్ డీఏలు, మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లుల సత్వర పరిష్కారం,అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు, పీఆర్.సి. ఆలస్యం అయితే మధ్యంతర భృతి పెంచడం, తదితర పెన్షనర్ల ప్రయోజన అంశాలపై సీ.ఎస్,సీ.ఎం.ఓ. లతో చర్చించామన్నారు. అన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లతామని, అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఈ.హెచ్.ఎస్. అమలు చేయక పోవడంతో పెన్షనర్స్ పలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఉద్యోగులు, పెన్షనర్లు చందా ఇవ్వడానికిఅంగీకరించినందున వెంటనే ఈ.హెచ్.ఎస్.అమలు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను కోరామన్నారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, సహాయ అధ్యక్షుడు పి.సి. హన్మంత రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వి. ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి. ఆశోక్ రావు, సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేందర్ రావు, నారాయణ, సింగం గంగాధర్, సింగం భాస్కర్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి ఎన్. లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దీన్, మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, జిల్లా, మండలాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్టీయు 78 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జగిత్యాల జూన్ 09 (ప్రజామంటలు): స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 77 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్టీయు జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ స్థానిక ఎస్టీయు భవన్లో ఆ సంఘ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు ముగ్దుమ్ మొహినోద్దీన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ.... విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పోరాటంలో ఎస్టీయు ముందు ఉందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి ఉపాధ్యాయ ఆత్మ గౌరవ ఉద్యమం నుండి మొదలు ఈ నాటి వరకు సమస్యలు పరిష్కరిస్తూ విద్యా రంగ పురోగతికి ఎస్టీయు సంఘం కృషి చేస్తున్నదని అన్నారు. జి.ఓ 317 బాధితులకు వెంటనే న్యాయం చేయాలని, ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్య పరిష్కరించి ఉపాధ్యాయులకు జె.ఎల్ పదోన్నతులు కల్పించాలని, రెగ్యులర్ జిల్లా, మండల విద్యాధికారి పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేకల ప్రవీణ్, పాలెపు శివ రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఊరడి ప్రభాకర్ ఉన్నారు.


## అనాథలు, నిరాశ్రయులకు 254వ అన్నదానము



సికింద్రబాద్ జూన్ 09 (ప్రజామంటలు): నగరంలో ఫుట్ పాతుల మీదనే జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి ఆహారాన్ని అందించాము. వర్షాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వివిధ రోగాల బారిన పడుతున్నారు. ఈ అభాగ్యుల విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోని మొబైల్ వైద్యశాలను ఏర్పాటు చేసి వైద్యం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ 254వ అన్నదాన కార్యక్రమంలో స్కై ఫౌండేశన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు కీర్తి, మానస, చిన్నారి రోషిణి, అఖిల్, ఇఫ్రాన్, హరీష్ కుమార్, శుభం, నరేష్ మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ప్రమాణ స్వీకారానికి రావాలని శ్రీనివాస్ రెడ్డి కి పిలుపు

వేలేర్ జూన్ 09 (ప్రజామంటలు): ధర్మసాగర్ మండల కేంద్రంలో గత కొన్ని ఏళ్లగా బిజెపి పార్టీని కార్యకర్తలను కాపాడుకొని బిజెపి పార్టీని గుర్తింపు తెచ్చిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, విజయ రామారావు లను మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారానికి రావాలని పిలుపు రావడంతో సంతోశం వ్యక్త పరిచి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... కార్యకర్తను గుర్తించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు.




## సమాజ సేవలోనూ మున్నూరు కాపులు రానించాలి

### ప్రపంచ స్థాయిలో ప్రజలకు అన్నం పెడుతుంది రైతన్నలే

### జగిత్యాల జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార సభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్






జగిత్యాల జూన్ 09 (ప్రజామంటలు): మున్నూరు కాపులు సమాజ సేవలోనూ ముందుండి రాణించాలని, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు నేడు అన్నం పెడుతున్నది రైతన్నలేనని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జగిత్యాలలో ధర్మపురి రోడ్ లో గల బి ఎల్ ఎన్ గార్డెన్ లో జరిగిన జిల్లా స్థాయి మున్నూరు కాపు కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ ఆత్మీయ సమావేశానికి ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్నూరు కాపులు రైతులు గానే కాకుండా విద్యా, వైద్యం, ఉద్యోగ, కార్మిక, వ్యాపార రంగాలలోనూ ఉన్నారని తెలిపారు. వాటన్నిటితో పాటు రైతులకు విద్యార్థులకు, పేదలకు, కార్మికులకు, ఇతరత్రా వర్గాల ఉపాధి కల్పనకు కావలసిన సేవలు, ప్రోత్సహాలు అందించి సమాజంలో మున్నూరు కాపులు రాణించాలని కోరారు. కాస్త ఓర్పుతో పని చేస్తే మానవులు సాధించలేనిది ఏదీ లేదన్నారు. రాజకీయ రంగంలోనూ మనమేమీ తీసిపోకుండా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. జగిత్యాల జిల్లాలో నేడు మున్నూరు కాపులు అంతా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం శుభ పరిణామం అన్నారు. నూతన కార్యవర్గానికి ఆయన శుభా కాంక్షలు తెలిపారు. మున్నూరు కాపుల అభ్యున్నతికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు వుంటాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహా సభ రాష్ట్ర అధ్యక్షులు మనికొండ వెంకటేశ్వర్, ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ లు జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్శులు ఒడ్నాల రాజశేఖర్, చిట్ల రమణ లతో పాటు జిల్లా కార్యవర్గాన్ని, జిల్లా సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. 1930లో మున్నూరు కాపు మహా సభ ఏర్పడిందని వారు తెలిపారు. 1970 లో ప్రభుత్వం చే రిజిస్టర్ చేయబడి నేడు రూ.200 ల కోట్లకు పైగా స్థిర ఆస్తులు కలిగి ఉన్నామన్నారు. 360 అనుబంధ సంఘాలతో రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు మహా సభ ద్వారా సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. నేటికీ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు మహా సభ ఒకే ఒకటి నిర్విరామంగా మున్నూరు కాపుల అభ్యున్నతి కోసం, అభివృద్ధి కోసం, సమాజ సేవలు చేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత - సురేష్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లు హాజరై ప్రసంగించారు. ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, బీర్ పూర్ ఎంపిపి మసర్తి రమేష్ లతో పాటు జిల్లా లోని కోరుట్ల, మెట్ పల్లి, రాయికల్, జగిత్యాల, ధర్మపురి పట్టణాలతో పాటు జిల్లాలోని ఇరవై మండలాల లోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో మున్నూరు కాపు సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ రైతులను ఈ సందర్భంగా వేదికపైకి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. వివిధ ప్రాంతాల నుండి తండోప తండాలుగా తరలి వచ్చిన మున్నూరు కాపులు హర్షం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులతో, ముఖ్య అతిథులతో వారి - వారి పరిచయాలు పెంచుకొని సంఘానికి కట్టుబడి ఉంటూ, సంఘం ద్వారా సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా అత్యంత చురుకుగా మున్నూరు కాపు సంఘం ద్వారా సమాజ సేవ, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగాలలో ముఖ్యంగా సేవలు, అవగాహన సదస్సులు నిర్వహించి కుల బాంధవులకు అందరికీ అండగా ఉంటామని నూతన అధ్యక్షులు ఒడ్నాల రాజశేఖర్ ఈ సందర్భంగా కుల బాంధవులకు హామీ ఇచ్చారు.

## ముగిసిన బొడ్రాయి పండుగ వేడుకలు



గొల్లపల్లి జూన్ 09 (ప్రజామంటలు): మండలంలోని భీమ్ రాజుపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగ వేడుకలు ఆదివారంతో ముగిశాయి. బైండ్ల పూజారి కూనమల్ల తిరుపతి, పది మంది బృందం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద పట్నం వేసి, వాటిపై గ్రామ దేవతలను కొలువు చేసి పూజించారు. ఆదివారం తెల్లవారుజామున పొలిమేర చుట్టూ సరూపరిచారు. సాయంత్రం వరకు కట్టడి కార్యక్రమాన్ని ఘనంగా జరిపించారు. అనంతరం గ్రామ పొలిమేర వద్ద, బొడ్రాయి వద్ద గొర్రె పిల్లను గావు పట్టి చుట్టూ పొలి చల్లి దృష్టశక్తులు రాకుండా గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గ్రామ దేవతలు అయిన భూలక్ష్మి, సారగమ్మ, మా లక్ష్మి, పెద్దమ్మ, మైసమ్మ, లంబాడి దైతా తదితర అమ్మవార్లకు గొర్రెలను బలిగావించారు. ఇంటి నుంచి సామాగ్రి ఎలనంపారు .గ్రామంలోని ఇళ్లకు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. దీంతో గ్రామంతా కూడా కళకళలాడింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జెసి కందుకూరి కృష్ణారెడ్డి, ఆలయ చైర్మన్ బొమ్మన కుమార్, మాజీ సర్పంచ్ రేవెల్ల సుజాత, సత్యనారాయణ, రాజయ్య, కంది స్వామి, సింగారపు లచ్చన్న, బొమ్మన వెంకటేశం, రేవెల్ల సత్తయ్య, బొమ్మన నరేందర్, కంది సత్యనారాయణ, వెంకటేశం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులతో గణిత బోధన సరికాదు

జగిత్యాల జూన్ 09 (ప్రజామంటలు): ఫిజికల్ సైన్స్ ఉప్పధ్యాయులను 6,7 తరగతులకు గణితం బోధించాలని విద్యాశాఖ తీసుకున్న ఉత్తర్వులు మెమో సంఖ్య 11143 ని రద్దు చేయించేలా చూడాలని, 6 నుండి 10 వ తరగతుల వారికి ఫిజికల్ సైన్స్ టీచర్ ఫిజికల్ సైన్స్, గణితం సబ్జెక్టు టీచర్ గణితం చెప్పేలా ఉత్తర్వులు ఇప్పించాలని కోరుతూ ఫిజికల్ సైన్స్ ఫోరం జగిత్యాల బాధ్యులు ఎమెల్సీ కూర రఘోత్తం రెడ్డి గారికి విన్నవించారు. జగిత్యాల లో పి.ఆర్. టి.యు.వారు నిర్వహించిన 10 వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పురస్కారం సందర్భంగా జగిత్యాలకు విచ్చేసిన ఎమెల్సీ రాఘోత్తం రెడ్డి, పి.ఆర్.టి.యు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాలరెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావు లకు మేమో సంఖ్య 11143 ద్వారా 6, 7 తరగతుల గణిత బోధన, గణిత టీచర్లచే కాకుండా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులచే బోధించాలని చూడడం అసమంజసం అని ఆ ఉత్తర్వులను వెంటనే నిలిపివేయించాలని జగిత్యాల జిల్లా ఎఫ్.పి. ఎస్.టి ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు మచ్చ రాజశేఖర్ ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాస్, బయోలాజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఎవిన్ రాజు, వడ్డేపల్లి శ్రీనివాస్, పల్లెర్ల వేణుగోపాల్, చందా నాగరాజు, వసంత, శ్రీదేవి, విద్య తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ రావుకు కన్నీటి వీడ్కోలు..



హైదరాబాద్: రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీ రావు అంత్యక్రియలు ముగిశాయి. రామోజీ ఫిల్మ్‌సిటీలోని స్మృతివనంలో ఆయన కుమారుడు సీహెచ్ కిరణ్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అశ్రు నయనాలతో ఆయనకు కుటుంబ సభ్యులు అంతిమ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పోలీసులు గాల్లోకి తుపాకులు పేల్చి గౌరవ వందనం సమర్పించారు. రామోజీరావు అంత్యక్రియల్లో పాల్గొన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆయన పాడె మోశారు. అంతకు ముందు రామోజీ నివాసం నుంచి స్మృతి వనం వరకు అంతిమయాత్ర కొనసాగింది. పెద్దసంఖ్యలో అభిమానులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, రామోజీ గ్రూప్ ఉద్యోగులు పాల్గొన్నారు.అంతమి సంస్కారాల్లో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, బీఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, నామా నాగేశ్వరరావు, అరికపూడి గాంధీ, నల్లమోతు భాస్కర్‌రావు, ఎంపీలు కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, కాంగ్రెస్ నాయకులు వేం నరేందర్‌రెడ్డి, వీ హనుమంత రావు, వెనిగండ్ల రాము, బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఏపీ నాయకులు సుజనా చౌదరి, రఘురామ కృష్ణరాజు, దేవినేని ఉమ, చింతమనేని ప్రభాకర్, పట్టాభి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూరి జస్టిస్ ఎన్వీ రమణ, దర్శకుడు బోయపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు కుంగదీసిన మెదక్

## అభ్యర్థి ఎంపికే రాంగ్ అంటున్న స్థానిక నేతలు

## కలెక్టర్‌గా వెంకట్రామి రెడ్డి తీరుపై ప్రజల్లో ఆగ్రహం

## అదే కొంపముంచిందంటున్న దిగువశ్రేణి నేతలు



మెదక్,జూన్ 9( (ప్రజా మంటలు):
వరుసగా గడచిన ఐదు పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొంది మెదక్ లోక్‌సభ నియోజకవర్గాన్ని తన కంచుకోటగా మార్చుకున్న బీఆర్ఎస్.. ఈ సారి ఎన్నికల్లో సైతం గెలుపొంది డబుల్ హ్యాట్రిక్ కొట్టి తమ కంచుకోటను ఎవరూ బద్ధలు కొట్టలేరని చాటాలని ఆశించింది. కానీ.. సీన్ రివర్స్ అయ్యింది. అయితే అభ్యర్థి ఎంపిక కూడా దెబ్బతీసిందని స్థానికంగా చర్చిస్తున్నారు. మెదక్‌లో మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని కాకుండా ఇతరులను నిలబెట్టి వుంటే ఫలితం వేరుగా ఉండేదని అంటున్నారు. కలెక్టర్‌గా వెంకట్రామి రెడ్డి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌ల విషయంలో రైతులకు తీరని అన్యాయం చేశారు. బలవంతంగా భూములు లాక్కున్నారు. ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయించారు. ప్రజలు, రైతులు ఆందోలన చేసినా కేసులు పెట్టి జైళ్లకు పంపారు. ఇవన్నీకూడా బిఆర్ఎస్‌కు మైనస్‌గా మారాయి. అందుకే గజ్వేల్‌లో కూడా రఘునందన్ రావుకు మెజార్టీ వచ్చింది. మెదక్ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి కొన్ని చోట్ల సరైన మెజార్టీ రాకపోవడంతో మెదక్ ఎంపీ సీట్‌ను కోల్పోయింది. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో, ఆరుచోట్ల బీఆర్ఎస్ గెలించింది. ఆరుగురు ఎమ్మెల్యేలు ఉండడం, మొత్తం లోక్ సభ నియోజకవర్గ వ్యాప్తంగా 2.48 లక్షల మెజార్టీ లభించడంతో గెలుపు తమదే అన్న ధీమాలో గులాబీ పార్టీ ఉంది. కానీ అవి ఏవీ పనిచేయలేదు. గులాబీ కంచుకోటగా పేరున్న మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి **ఊహించని షాక్** తగిలింది. వరుసగా ఆరోసారి లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొంది డబుల్ హ్యాట్రిక్ కొట్టాలని ఆశించిన ఆ పార్టీకి ఓటర్లు ఝలక్ ఇచ్చారు. రాష్ట్రంలో మిగతా చోట్ల పరిస్థితి ఎలా ఉన్నా మెదక్ లో మాత్రం ఖచ్చితంగా గెలుస్తామన్న ధీమాలో ఆ పార్టీ ఉండగా, ఓటమి చవిచూడడమే కాక మూడో స్థానానికి పరిమితమైంది. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆదరించి ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎమ్మెల్యేలను గెలిపించిన ఓటర్లు లోక్ సభ ఎన్నికల్లో మాత్రం వ్యతిరేక తీర్పునిచ్చారు. గత నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా.. మెదక్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. సంగారెడ్డి, పటాన్‌చెరు, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించగా, ఒక్క మెదక్ అసెంబ్లీ స్థానంలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి రెండో స్థానంలో నిలిచారు. ఈ క్రమంలో లోక్ సభ ఎన్నికల్లో గెలుపు నల్లేరు మీద నడకే అన్న ధీమాలో బీఆర్ఎస్ ఉండగా.. ఆ పార్టీ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. ఇదంతా కేవలం అభ్యర్థి ఎంపికేనని స్థానికులు, బిఆర్ఎస్ కార్యకర్తలు కూడా అంటున్నారు. వెంకట్రామిరెడ్డికి క్లీన్ ఇమేజ్ లేదని వాదిస్తున్నారు. అలాగే కెసిఆర్ బినామీ అన్న ప్రచారం ఉంది. హైదరాబాద్‌లో కెసిఆర్ బినామీగా రియల్ దందా చేస్తున్నారని, కోకాపేట భూములను కూడా కెసిఆర్ కట్టబెట్టారని ప్రచారం గట్టిగా ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని ఆదరించి కారు గుర్తు మీద నొక్కిన ఓటర్లు.. పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి కమలం పార్టీకి జై కొట్టి, ఊహించని షాక్ ఇచ్చారు. అగ్రనేతల సెగ్మెంట్లలోనూ భారీగా ఓట్లు తగ్గాయి. బీఆర్ఎస్ గెలుపొందిన నియోజకవర్గాల్లోనూ భారీగా ఓట్లు తగ్గాయి. గజ్వేల్ సెగ్మెంట్‌లో అసెంబ్లీ ఎన్నికల కంటే ఇప్పుడు 26,252 ఓట్లు తగ్గగా, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రాతినిధ్యం వహించే సిద్దిపేట సెగ్మెంట్‌లో 40,013, సంగారెడ్డి సెగ్మెంట్‌లో 55,238, పటాన్?చెరు సెగ్మెంట్‌లో 50,806 , నర్సాపూర్ సెగ్మెంట్? లో 34,038 , మెదక్ నియోజకవర్గంలో 36,493, దుబ్బాక సెగ్మెంట్‌లో 31,165 ఓట్లు తగ్గాయి. ఇలా ఎందుకు జరిగాయని బీఆర్ఎస్ శ్రేణులు ఆలోచనలో పడ్డారు.. క్షేత్రస్థాయిలో నివేదికలు తెప్పించి సమీక్షించే పనలిలో పడ్డారు.

# ఉషాకిరణ్‌తో సినీరంగ ప్రవేశం

## దాదాపు 87 చిత్రాల నిర్మాణం

## ఎందరో కొత్తవారికి తెర పరిచయం

పాత్రికేయంతో తెలుగు ప్రజలపై చెరగని ముద్ర వేసిన రామోజీ రావు.. సినీరంగంలోనూ ఎన్నో అద్భుతాలు సృష్టించారు. ఉషా కిరణ్ మూవీస్ సంస్థను స్థాపించి, వివిధ భాషల్లో 87 చిత్రాలను నిర్మించి ఎంతోమంది కొత్త నటీనటులను రంగుల పరిశ్రమకు పరిచయం చేశారు. సమున్నత పాత్రికేయ విలువలకు పట్టంగట్టే ఈనాడుకు అనుబంధంగా ప్రారంభమైనదే 'సితార' సినిమా వారపత్రిక. రంగుల లోకంలోని విశేషాలను సమగ్రంగా అందించేలా దాన్ని ప్రారంభించారు. 1976లో ఇది పాఠకుల ముంగిటకు వచ్చింది. కేవలం వార్తలు, కథనాలను అందించేందుకు పరిమితం కాకుండా విలువలున్న చిత్రాల్ని ప్రోత్సహించే దిశగానూ రామోజీ ఆలోచన చేశారు. ఆరోగ్యకరమైన వినోదాన్ని ప్రేక్షకులకు అందించాలనే సదుద్దేశంలో 1983లో రామోజీరావు ఉషాకిరణ్ మూవీస్‌ను ప్రారంభించారు. ఉషాకిరణ్ మూవీస్‌పై నిర్మించిన తొలి సినిమానే సూపర్ హిట్‌గా నిలిచింది. 'ప్రేమలేఖ' నవలను చిత్రంగా మలచాలని భావించారు. ఆ కథను తెరకెక్కించే బాధ్యతను జంధ్యాలకు అప్పగించారు. ఆ సినిమానే 'శ్రీవారికి ప్రేమలేఖ'. ఈ చిత్రం 1984 మార్చిలో ప్రేక్షకుల ముందుకొచ్చి మెప్పు పొందింది. కథలనేవి కల్పనల్లోంచి కాదు.. జీవితాల్లోంచి పుడతాయని ఉషాకిరణ్ మూవీస్ నిరూపించింది. అందుకు ఉదాహరణెళి ఈ సంస్థ నుంచి వచ్చిన నాలుగో చిత్రం 'మయూరి'. ఒక హిందీ పత్రికలో వచ్చిన వార్తను సినిమాగా మలిచి జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించారు. ప్రమాదంలో కాలును పోగొట్టుకొని, కృత్రిమ పాదంతో నాట్యంలో రాణించిన సుధా చంద్రన్ జీవితాన్ని తెరపై ఆవిష్కరించారు. ఆ పాత్రలో సుధా చంద్రన్నే నటించారు. స్ఫూర్తివంతమైన ఆ చిత్రం వచ్చి రెండున్నర దశాబ్దాలు దాటిపోయినా ఉషాకిరణ్ మూవీస్ అనగానే 'మయూరి' తప్పకుండా గుర్తుకొస్తుంది. సినిమా అంటే రెండున్నర గంటలపాటు ఊహాలోకంలో విహరింపజేయడం మాత్రమే కాదని నిరూపించిన చిత్రమిది. మౌనపోరాటం – యథార్థ సంఘటనలను తెరకెక్కించడంలో ఉషాకిరణ్ మూవీస్ కి ఓ ప్రత్యేకత ఉంది. ఒడిశాలో జరిగిన సంఘటన ఆధారంగా 'మౌన పోరాటం' చిత్రాన్ని నిర్మించారు. మగాడి చేతిలో మోసపోయిన ఓ వనిత పోరాటాన్ని ప్రభావశీలంగా తెరపై ఆవిష్కరించారు. 1989లో విడుదలైన ఆ చిత్రం ఎందరినో ఆలోచింపచేసింది.ప్రతిఘటన – ఉషాకిరణ్ మూవీస్ సంస్థ ఏనాడూ కథానాయికనుగానీ, ఏ స్త్రీ పాత్రనుగానీ బలహీనంగా చూపించలేదు. ఆ పాత్రకు ఔచిత్యం, మనో ధైర్యం ఉండేలా తీర్చిదిద్దారు. ఇందుకు 'ప్రతిఘటన' తార్కాణం. సంఘ విద్రోహులతో పోరాడే తెగువ ఉన్న ఓ వనిత గాథను ఆవిష్కరించిన విధానం ప్రేక్షకుల మదిలో చెరిగిపోకుండా ఉంది. ఆ చిత్రంలోని 'ఈ దుర్యోధన...' పాటను ఎవరైనా మరువగలరా? ఆ పాటలోని సాహిత్యాన్ని ఆమోదించేందుకు ముందుగా నిర్మాతకు సంకల్ప బలం కావాలి. అది రామోజీరావుకు ఉంది కాబట్టే రచయిత వేటూరి రాయగలిగారు... దర్శకుడు టి. కృష్ణ అంతే శక్తిమంతంగా చిత్రించగలిగారు.క్రీడా కారిణి అశ్విని నాచప్పను కెమెరా ముందుకు తీసుకొచ్చింది కూడా ఈ సంస్థే. క్రీడా నేపథ్యంలో స్ఫూర్తిదాయక చిత్రాన్ని నిర్మించాలన్న ఆలోచన నుంచి రూపుదిద్దుకున్నదే 'అశ్వని' కథ. ఆ పాత్రకు నిజ జీవితంలో క్రీడాకారిణి అయితే బాగుంటుందన్న ఆలోచనతోనే అశ్వని నాచప్పను ఎంచుకున్నారు. క్రీడలకే పరిమితమైన ఆమె.. కథ నచ్చడంతోపాటు, ఉషాకిరణ్ మూవీస్ విశిష్టతను తెలుసుకుని నటించేందుకు పచ్చజెండా ఊపారు. ఇలా చెబుతూ వెళ్తే ప్రతి చిత్రం వెనక ఓ బలమైన నేపథ్యం, ఓ సంకల్పం ఉంటాయి.



'తేజ', 'మనసు మమత', 'అమ్మ', 'జడ్జిమెంట్', 'పీపుల్స్ ఎన్ కౌంటర్'... అన్నీ నాటి సామాజిక పరిస్థితులకు దర్పణం పట్టినవే. 'చిత్రం', 'నువ్వే కావాలి', 'ఆనందం' వంటి ఘనవిజయాలున్నాయి. 'నచ్చావులే', 'బెట్టింగ్ బంగా రాజు', 'నువ్విలా' లాంటి ప్రేక్షకులను ఉల్లాసపరిచే చిత్రాలు వచ్చాయి. 'నువ్వే కావాలి' సాధించిన వసూళ్లూ, సృష్టించిన రికార్డులూ ఆ ఏడాది ఏ మాస్ హీరోకీ తీసిపోనివే. చిన్న చిత్రాల రూపకర్తలకు ధైర్యాన్నిచ్చినవే. కొత్త ట్రెండ్ సృష్టించినవే. కేవలం తెలుగు చిత్రాలకే ఉషాకిరణ్ మూవీస్ పరిమితం కాలేదు. 'నాచే మయూరి', 'ప్రతిఘాత్', చిత్రాలతో బాలీవుడ్‌లోనూ జయకేతనం ఎగరేసింది. కన్నడ, తమిళ, మరాఠీ, ఆంగ్ల భాషల్లో ఇప్పటి వరకూ 87 చిత్రాలు నిర్మించిందీ సంస్థ. తొలి చిత్రం 'శ్రీవారికి ప్రేమలేఖ' నుంచే ప్రేక్షకుల మెప్పుతో పాటు ప్రభుత్వ పురస్కారాలూ వరించాయి. 'కాంచనగంగ', 'మయూరి', 'ప్రతిఘటన', 'తేజ', 'మౌనపోరాటం' లాంటి చిత్రాలకు నంది అవార్డులు దక్కాయి. 'మయూరి'లో నటించిన సుధాచంద్రన్‌కు ఏకంగా జాతీయస్థాయిలో ప్రత్యేక పురస్కారం లభించింది. 'నువ్వే కావాలి' ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా జాతీయస్థాయి అవార్డు అందుకుంది. ఉషాకిరణ్ మూవీస్ ద్వారా ప్రేక్షకులకు చేరువైన నటీనటులు ఎందరో ఉన్నారు. ప్రతిభ ఉంటే చాలు అవకాశమిచ్చి ప్రోత్సహించారు. శ్రీకాంత్, వినోద్‌కుమార్, చరణ్ రాజ్, యమున, వరుణ్ రాజ్, ఎన్టీఆర్, ఉదయ్ కిరణ్, తరుణ్, రీమాసేన్, శ్రియ, జెనీలియా, రితేశ్ దేశ్‌ముఖ్, రిచా పల్లోడ్, మాధవీలత... ఇలా ఎందరో నటులు ఈ సంస్థ ద్వారానే చిత్రసీమకు పరిచయమయ్యారు. గాయనిగా ఉన్న ఎస్. జానకి సంగీత దర్శకురాలైంది కూడా 'మౌనపోరాటం' చిత్రంతోనే. మల్లికార్జున్, ఉష, గోపికా పూర్ణిమ లాంటి గాయనీగాయకులను శ్రోతలకు చేరువ చేసింది కూడా ఈ సంస్థే. సినిమా తీయడం ఒక ఎత్తు. దాన్ని ప్రేక్షకుల ముంగిటకు తీసుకువెళ్లడం మరో ఎత్తు. చిత్ర నిర్మాణంతోపాటే పంపిణీ విభాగానికీ 'మయూరి ఫిల్మ్ డిస్టిబ్యూటర్స్' ఏర్పాటుతో శ్రీకారం చుట్టారు.

**సినీరంగంలోనూ రామోజీ ముద్ర**

ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు (88) శనివారం ఉదయం కన్నుమూశారు. ఇక రామోజీ రావు మృతితో మీడియా రంగంతో పాటు సినీ రంగం శోకసంద్రంలో మునిగిపోయింది. రామోజీరావు కెరీర్‌లో కీలక మలుపు అంటే ఈనాడు పత్రికను మొదలుపెట్టడమే. వైజాగ్ వేదికగా 1974లో ఈనాడు పత్రికను ప్రారంభించిన ఆయన దాని ద్వారా కొన్ని వేలమంది పాత్రికేయులను తయారు చేశారు. దీని తర్వాత 1995 ఆగస్టులో తెలుగు ప్రేక్షకుల కోసం ఈటీవీని ప్రారంభించారు. తక్కువ సమయంలోనే ఈ ఛానల్ అభిమానులు మనసులను దోచుకుంది. ఇక ఈటీవీలో వచ్చే రాత్రి 9 గంటల వార్తలకు అయితే ఇప్పుడు కూడా జనాలు ఆసక్తిగా చూస్తారు. మరోవైపు సినీ రంగంలో కూడా రామోజీ రావు విశేష కృషి చేశారు. తన సొంత నిర్మాణ సంస్థ ఉషాకిరణ్ మూవీస్ బ్యానర్‌పై ఇప్పటివరకు వివిధ భాషల్లో 87 సినిమాలు నిర్మించారు. ఈ బ్యానర్‌తోనే టాలీవుడ్ నటులు ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, దర్శక దిగ్గజం రాజమౌళి తదితరులు సినిమా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఇక ఉషాకిరణ్ మూవీస్ బ్యానర్‌లో చివరిగా 2015లో రాజేంద్రప్రసాద్ నటించిన దాగుడుమూత దండాకోర్ సినిమా వచ్చింది. కేవలం పెద్ద తెరకు మాత్రమే పరిమితం కాకుండా బుల్లితెరపై తన సత్తా చూపించారు. భాగవతం, అన్వేషిత, ఎండమావులు, ఆడపిల్ల, పంచతంత్రం లాంటి బ్లాక్ బస్టర్ ధారవాహికలను అందించారు. కాలంతో పాటు మారుతూ.. రీసెంట్‌గా ఓటీటీలో కూడా ఎంట్రీ ఇచ్చారు రామోజీ రావు. ఈనాడు గ్రూప్ నుంచి వచ్చిన ఓటీటీ వేదిక ఈటీవీ విన్. కేవలం తెలుగు సినిమాలతో పాటు తెలుగు ధారవాహికలు, ప్రోగ్రామ్స్ ఈ ఓటీటీలో ప్రసారం అవుతుంటాయి.

**ఒకేఒక్క సినిమాలో రామోజీ చిన్న పాత్ర**

**మార్పు చిత్రంలో న్యాయమూర్తిగా దర్శనం**


ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీ రావు ఈరోజు తెల్లవారుజామున 4 గంటల 50 నిముషాలకి కన్నుమూశారు. రామోజీ రావు, ఈనాడు దినపత్రికతోపాటు అనేక రంగాల్లో తన వ్యాపార సంస్థలు విస్తరించారు. స్వతహాగా కళాభిమాని అయిన రామోజీ రావు చిన్నతనంలో వాళ్ళ వూరిలో నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చాలా చురుకుగా పాల్గొనేవారు. అలాగే రామోజీ రావు మంచి సంగీత ప్రియుడు కూడా. రామోజీ గారికి సినిమాలంటే కూడా ఎంతో ఇష్టం. అతను ఒక సినిమాలో నటించారు కూడా. రామోజీ రావు నటించిన సినిమా పేరు ఏంటో తెలుసా? యు. విశ్వేశ్వర రావు దర్శకత్వంలో వచ్చిన 'మార్పు' అనే సినిమాలో రామోజీ రావు ఒక అతిధి పాత్రలో కనిపించారు. ఈ సినిమా 1978లో వచ్చింది. ఇందులో రామోజీ రావు న్యాయమూర్తి పాత్ర పోషించారు. రామోజీ రావు నటించింది అతిధి పాత్రలో అయినా, పోస్టర్స్ పై రామోజీ రావు బొమ్మ వేయడం ఆసక్తికరం. సినిమాలంటే ఎంతో ఇష్టమున్న రామోజీరావు ఆ తరువాత ఉషాకిరణ్ మూవీస్ సంస్థని ప్రారంభించి, మొదటి సినిమా 'శ్రీవారి ప్రేమలేఖ' తీశారు. సందేశాత్మక, వినోదాత్మక సినిమాలు మాత్రమే తీయాలన్న సంకల్పంతో ఈ సంస్థని ప్రారంభించి అనేక చిత్రాలు తీశారు రామోజీ రావు. మయూరి అనే ఫిలిం డిస్టిబ్యూషన్ ఆఫీసును కూడా మొదలుపెట్టి అనేక చిత్రాలను పంపిణీ చేశారు. ఒక్క తెలుగు చిత్రాలే కాకుండా, పరభాషా చిత్రాలను కూడా తన మయూరి డిస్టిబ్యూషన్ సంస్థ ద్వారా పంపిణీ చేశారు. తన సినిమాల ద్వారా కొన్ని వందలమంది కొత్త తారలను, సాంకేతిక నిపుణలను, కళాకారులను రామోజీ రావు వెండితెరకి పరిచయం చేశారు. అగ్ర నటీమణుల్లో ఒకరైన శ్రియ శరన్ ని రామోజీ రావు పరిచయం చేసిన నటీమణి. 'ఇష్టం' సినిమా ద్వారా శ్రియ శరన్ కథానాయికగా తెలుగు తెరకి పరిచయం అయింది.

**రామోజీ మరణపై రజనీకాంత్ దిగ్భ్రాంతి**

ఈనాడు గ్రూప్ చైర్మన్ రామోజీ రావు మృతిపట్ల కోలీవుడ్ నటుడు సూపర్ స్టార్ రజినీకాంత్ సంతాపం తెలిపారు. నా గురువు, శ్రేయోభిలాషి అయిన రామోజీ రావు గారి మరణవార్త విని నేను చాలా బాధపడ్డాను. జర్నలిజం, సినిమా, రాజకీయాల్లో గొప్ప కింగ్‌మేకర్‌గా చరిత్ర సృష్టించిన వ్యక్తి. అతను నా జీవితంలో నాకు మార్గదర్శకుడు ప్రేరణ కలిగించిన వ్యక్తి. అతని ఆత్మకు శాంతి కలుగుగాక అంటూ రజనీకాంత్ రాసుకోచ్చాడు.

# ఒడిశా సీఎం రేసులో సురేశ్ పుజారి!

భువనేశ్వర్ (ప్రజా మంటలు):



ఒడిశాలో తొలిసారి ప్రభుత్వ ఏర్పాటుకు భాజపా సిద్ధమవుతోంది. తొలుత జూన్ 10న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని భావించినప్పటికీ..దానిని 12కు వాయిదా వేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బిజీ షెడ్యూల్ కారణంగా తాజా మార్పు చోటు చేసుకుందని భాజపా నేతలు జతిన్ మొహంతి, విజయ్‌పాల్ సింగ్ వెల్లడించారు. ప్రధానిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడం, మరుసటి రోజు నూతన ఎంపీలతో మోదీ భేటీ కానుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు భాజపా శాసనసభా పక్ష సమావేశం కూడా జూన్ 11న జరగనుంది. ఈ క్రమంలోనే ఒడిశా కొత్త సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం వాయిదా పడింది. ఒడిశా కొత్త ముఖ్యమంత్రి ఎవరనే విషయంపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సీనియర్ భాజపా నేత, కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సురేశ్ పుజారీ పేరు తెరపైకి వచ్చింది. తాజాగా ఆయన దిల్లీ బయలుదేరి వెళ్లారు. దీంతో ముఖ్యమంత్రి ఆశావహుల జాబితాలో పుజారి పేరు కూడా ఉందనే ఊహాగానాలు మొదలయ్యాయి. 2019 ఎన్నికల్లో బార్‌గఢ్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో బ్రజారాజ్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి విజయం సాధించారు.అయితే, సీఎం ఎవరనే అంశంపై భాజపా అధిష్ఠానం మాత్రం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీనిపై ఉత్కంఠ వీడాలంటే మరో రెండు రోజులు ఆగాల్సిందేనని ఆ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు మన్మోహన్ సమాల్ శనివారం పేర్కొన్నారు. దీనిపై భాజపా పార్లమెంటరీ బోర్డు తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు.ఇదిలా ఉంటే, రెండున్నర దశాబ్దాలపాటు రాష్ట్రాన్ని పాలించిన బిజూ జనతాదళ్.. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలయ్యింది. మొత్తం 147 అసెంబ్లీ స్థానాలకు గాను భాజపా 78 చోట్ల గెలిచింది. ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును చెప్పకుండానే ఎన్నికల్లో ముమ్మర ప్రచారం చేసిన కాషాయ పార్టీ.. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను కైవసం చేసుకుంది.

# ముంబయి విమానాశ్రయంలో కలకలం

**- తప్పిన పెనుప్రమాదం**

**- విమానం టేకాఫ్ కాకముందే.. మరో విమానం ల్యాండింగ్..!**



ముంబై (ప్రజా మంటలు):
వందల మంది ప్రయాణికులకు శనివారం ముంబయి విమానాశ్రయంలో పెనుప్రమాదం తప్పింది. ఓ ఇండిగో ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండ్ అవుతుండగా..
అదే రన్‌వేపై ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అవుతోంది. రెండింటికి మధ్య కొన్ని వందల మీటర్ల దూరమే ఉంది. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బందిని విధుల నుంచి తప్పించింది. ఈ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. రెండు విమానాలు ఒకే రన్‌వేపై ప్రయాణిస్తున్నాయి. ఇండోర్ నుంచి వచ్చిన ఇండిగో విమానం ల్యాండ్ అవుతుండగా.. అదే సమయంలో ఎయిర్ ఇండియా విమానం తిరువనంతపురం వెళ్లేందుకు గాల్లోకి ఎగిరింది.ఈ ఘటనపై ఇండిగో స్పందించింది. తమ పైలట్ ముంబయి ఎయిర్ పోర్టు ఏటీసీ సూచనలను తూచా తప్పకుండా పాటించాడని పేర్కొంది. "జూన్ 8వ తేదీన ఇండిగో 6ఈ6053 విమానానికి ఏటీసీ నుంచి ల్యాండింగ్ క్లియరెన్స్ లభించింది. మాకు ప్రయాణికుల భద్రతే ముఖ్యం. ప్రొసిజర్ ప్రకారం ఈ ఘటనపై మేం రిపోర్టు చేశాం" అని ఒక ప్రకటనలో వెల్లడించింది.మరో వైపు ఎయిర్ ఇండియా కూడా ఈ ఘటనపై ప్రకటన విడుదల చేసింది. "ఏఐ657 తిరువనంతపురం వెళ్లే విమానానికి ఏటీసీ నుంచి క్లియరెన్స్ వచ్చిన తర్వాతే బయల్దేరాం. ఈ క్రమంలో సూచనల ప్రకారం మా విమానం టేకాఫ్ అయింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. అసలు అధికారులు ఎలా క్లియరెన్స్ ఇచ్చారనేది తెలియాల్సి ఉంది" అని తన ప్రకటనలో పేర్కొంది.

## రామోజీ స్ఫూర్తిదాయక వ్యక్తిఅల్లు అర్జున్ నివాళి

## భారతరత్నకు అర్హుడన్న రాజమౌళి

ఈనాడు గ్రూప్ చైర్మన్ రామోజీ రావు మృతిపట్ల టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఎమోషనల్ పోస్ట్ చేశాడు. రామోజీ రావు మరణవార్త విని చాలా బాధపడ్డాను. నేను గౌరవించే స్ఫూర్తిదాయక వ్యక్తుల్లో ఆయన ఒకరు. మీడియా, సినిమా, ఇతర రంగాలకు ఆయన చేసిన సేవలు మరువలేనివి.




ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. ఈనాడు గ్రూప్ చైర్మన్ రామోజీ రావు మృతిపట్ల టాలీవుడ్ దర్శక దిగ్గజం రాజమౌళి సంతాపం తెలిపారు. ఈ నేపథ్యంలో ట్వీట్ ద్వారా నివాళులు అర్పించారు. రామోజీకి భారతరత్న ఇవ్వడం సముచిత గౌరవం అని అన్నారు. ఒక మనిషి అనేక రంగాల్లో వివిధ సంస్థలు స్థాపించి వాటిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాడు. వాటిద్వారా ఎన్నో లక్షలమందికి జీవనోపాధి, ఆశలను అందించి మార్గదర్శకంగా నిలిచారు. అలాంటి వ్యక్తికి భారతరత్న ఇవ్వడమే సముచితమని రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను అంటూ రాజమౌళి రాసుకోచ్చాడు. దీనిపై అల్లు అర్జున్ రిప్లయ్ ఇస్తూ.. నా మనసులో కూడా అదే భావన కలిగింది సార్. మీరు నా హృదయంతో మాట్లాడారు. దానికి గాత్రదానం చేసినందుకు ధన్యవాదాలు అంటూ బన్నీ తెలిపాడు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com